# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in | ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం | తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 | సంచిక : 207 | సోమవారం | 6 - 04 - 2026 | పేజిలు : 8 | వెల. 2/-

Printed by Guntur, Prakasam, Krishna , Circulated From Guntur, Prakasam, Krishna , Kakinada, Anantapur, NTR, Ongole, Visakapatnam, Eluru, Telangana



**రిపోర్టర్లు కావలెను**

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

**98497 07349**



**ముఖ్య ప్రకటనలు**

మీ ఇంట వివాహాది శుభకార్యములు
మీ పెళ్లిరోజు, పుట్టినరోజు మరియు
మీ వ్యాపార ఇతర కార్యముల కొరకు మా పత్రికలో
అతి తక్కువ ధరలకు ప్రకటనలు వేయబడును.

ఇతర వివరముల కొరకు
క్రైం కౌంటర్ దినపత్రిక ఉమ్మడి రాష్ట్రం కార్యాలయం
సత్తెనపల్లి, ఆంధ్రప్రదేశ్

Ph.No: 98497 07349




# నీటి సంరక్షణపై 100 రోజుల యాక్షన్ ప్లాన్

## ప్రకటించిన చంద్రబాబు

**అమరావతి, ఏప్రిల్ 05 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** నీటి సంరక్షణ– జలవనరుల పరిరక్షణ అంశాలే అజెండాగా 100 రోజుల కార్యాచరణను ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఏప్రిల్ 6 నుంచి జులై 14వ తేదీ వరకు నీటి సంరక్షణకు యాక్షన్ ప్లాన్‌ను ప్రకటించారు. ఏపీ ప్రభుత్వం 'నీటి భద్రత– సాగునీటి సంఘాల బాధ్యత' పేరుతో నీటి సంరక్షణ కార్యక్రమాన్ని చేపడుతోంది. ఈ మేరకు సాగునీటి సంఘాలు కేంద్రీకృతంగా యాక్షన్ ప్లాన్ అమలు చేసేలా ప్రణాళికలు రచించారు. ఈ సందర్భంగా ఏపీ సీఎం చంద్రబాబు ఇవాళ(ఆదివారం) రాష్ట్రంలోని సాగునీటి సంఘాల సభ్యులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. 60 వేల మంది సాగునీటి సంఘాల సభ్యులకు కీలక బాధ్యతలు అప్పగించారు. ఇరిగేషన్, అటవీ, పంచాయతీ రాజ్, వ్యవసాయ, పశు సంవర్ధక శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..'నీటిభద్రత– సాగునీటి సంఘాల బాధ్యత పేరుతో 100 రోజుల కార్యాచరణ రేపటి నుంచి జులై వరకు సాగుతుంది. నీటి భద్రత అనేది ప్రభుత్వ బాధ్యతే కాదు.. ప్రజల భాగస్వామ్యం కూడా ఉండాలి. దీనికి సాగునీటి సంఘాలు బాధ్యత తీసుకోవాలి. ప్రతి చుక్కనూ ఒడిసి పట్టుకోవాలి.. ప్రతి బొట్టును సంరక్షించుకోవాలి. భూగర్భ జలాలను పెంచాలి. ఏప్రిల్ 6 నుంచి ఏప్రిల్ 15 తేదీ వరకు పనుల గుర్తింపు కార్యక్రమం చేపట్టాలి. ఏప్రిల్ 16 నుంచి 20వ తేదీ వరకు గుర్తించిన పనులకు పరిపాలనా అనుమతులు ఇవ్వాలి. ఏప్రిల్ 21 నుంచి జులై 9వ తేదీ వరకు పనులను చేపట్టాలి. జులై 10 నుంచి 14 జులై మధ్య పూర్తి చేసిన పనులకు సంబంధించిన నివేదికలను సమర్పించాలి. 100 రోజుల్లో ఈ పనులు చేపట్టాలి. ఆ తర్వాత వర్షాలు పడతాయి. భూగర్భ జలాలనూ సంరక్షించుకోవాలి. నీటి భద్రత చేపట్టాలి. రిజర్వాయర్లలో నిండుగా నీళ్లున్నాయి. గతానికంటే భూగర్భ జలాలు పెరిగాయి. నీటి భద్రత ఇవ్వగలిగితే.. మిగిలిన రంగాల్లో అభివృద్ధి దానంతటికి అదే జరుగుతుంది. తాగు, సాగు, పారిశ్రామిక అవసరాలకు నీళ్లు అందించేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. వేసవికి ముందు 6 మీటర్లు, వర్ష కాలం తర్వాత 3 మీటర్ల లోతున భూగర్భ జలాలు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలి. నీటిని నిల్వ చేయాలి.. పొదుపు చేయాలి. మైక్రో ఇరిగేషన్ అమలు చేయాలి.. ప్రతి చుక్కనూ సమర్థవంతంగా వినియోగించుకోవాలి. ప్రస్తుతం రాష్ట్రంలో 8.7 మీటర్ల లోతున భూగర్భ జలాలు ఉన్నాయి. కనీసం 1.5 మీటర్ల మేర గ్రౌండ్ వాటర్ పెంచాలి.

2లో




### హోర్ముజ్‌ను దాటిన మరో నౌక..

## భారత్ వైపు సేఫ్‌గా జర్నీ

**ఇంటర్నెట్ డెస్క్:** గ్రీన్ ఆశా అనే మరో సరకు రవాణా నౌక సురక్షితంగా హోర్ముజ్ జలసంధిని దాటింది. ఎల్‌పీజీతో ఉన్న ఈ నౌక ప్రస్తుతం భారత్‌కు వస్తున్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. హోర్ముజ్‌ను సురక్షితంగా దాటిన తొమ్మిదవ భారత సరకు రవాణా నౌక గ్రీన్ ఆశా కావడం గమనార్హం. ఫిబ్రవరి 28న అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు దాడులు మొదలుపెట్టిన నాటి నుంచి హోర్ముజ్ జలసంధిపై ఇరాన్ ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. ఈ ఆంక్షల కొనసాగుతున్నప్పటికీ భారత్‌కు బయలుదేరిన పలు ట్యాంకర్‌లు సురక్షితంగా హోర్ముజ్ జలసంధిని దాటగలిగాయి. భారత నౌకలు సేఫ్‌గా హోర్ముజ్‌ను దాటేందుకు వీలుగా కేంద్రం ఇరాన్‌తో చర్చలు కొనసాగిస్తోంది. తమకు హానితలపెట్టే దేశాల నౌకలకే హోర్ముజ్ మీదుగా అనుమతి ఉండదని ఇరాన్ ఇప్పటికే ఇంటర్నేషనల్ మారిటైమ్ ఆర్గనైజేషన్‌కు తెలిపింది. ఈ ఆంక్షలను మరింత విస్తరించే అవకాశం ఉందని కూడా ఇరాన్ ఇటీవల సంకేతాలిచ్చింది. ప్రపంచ సరకు రవాణాకు కీలకమైన బాబ్ ఎల్ మాండేబ్ జలసంధిని కూడా టార్గెట్ చేసే అవకాశం ఉందనే సంకేతాలిచ్చింది. ఇక ఆరు వారాలుగా గల్ఫ్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే.



## ఇరాన్‌పై రెచ్చిపోయిన ట్రంప్!

**ఇంటర్నెట్ డెస్క్:** హోర్ముజ్ జలసంధి విషయంలో ఇరాన్ వెనక్కు తగ్గుతున్నట్టు కనిపించకపోవడంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదివారం సోషల్ మీడియా వేదికగా రెచ్చిపోయారు. హోర్ముజ్‌ను తెరవాలంటూ ఇరాన్‌ను ఇష్టారీతిన తిడుతూ నెట్టింట పోస్టు పెట్టారు. మంగళవారం నుంచీ ఇరాన్‌లో నరకం తప్పదని హెచ్చరించారు. మునుపెన్నడూ చూడని స్థాయిలో పరిస్థితి దిగజారుతుందని హెచ్చరించారు. మంగళవారం పవర్ ప్లాంట్స్‌పై దాడులు, బ్రిడ్జ్‌పై దాడులు అన్నీ కలగలిపి ఉంటాయి. ఇలాంటిది మునుపెన్నడూ చూసి ఉండరు. హోర్ముజ్‌ను తెరవకపోతే మీకు నరకం కనిపిస్తుంది.. చూస్తూ ఉండండి' అంటూ బూతులతో ట్రంప్ విరుచుకుపడ్డారు. అమెరికా డెడ్‌లైన్‌ను ఇరాన్ ఖాతరు చేయని నేపథ్యంలో ట్రంప్ నోటికొచ్చినట్టు తిడుతూ సోషల్ మీడియాలో ఈ పోస్టు పెట్టారు. ఇరాన్‌లో చిక్కుకుపోయిన ఇద్దరు పైలట్‌లను అమెరికా సైన్యం తాజాగా కాపాడింది. ఈ నేపథ్యంలో ట్రంప్ మునుపటి డెడ్‌లైన్‌ను మరోసారి గుర్తు చేశారు. మరోవైపు, ట్రంప్ విధించిన డెడ్‌లైన్‌పై ఇరాన్ శనివారం ఘాటుగా స్పందించింది. ఇరాన్‌లో మౌలిక వసతులపై దాడులు జరిగితే అమెరికాకు నరక ద్వారాలు తెరుచుకుంటాయని ఇరాన్ జాయింట్ మిలిటరీ కమాండ్ జనరల్ అలీ అబ్దుల్లాహీ ఆలియాబాదీ హెచ్చరించారు. గల్ఫ్ ప్రాంతంలోని అమెరికన్ మిలిటరీ స్థావరాలు అన్నిటినీ టార్గెట్ చేస్తామని హెచ్చరించారు.



### మమతా బెనర్జీకి

## కౌంట్‌డౌన్ మొదలైంది: మోదీ

**కూచ్‌బిహార్: ఏప్రిల్ 05 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** పశ్చిమబెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం మరింత వెడెక్కింది. కూచ్‌బిహార్‌లో ఆదివారంనాడు జరిగిన మెగా ర్యాలీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. పశ్చిమబెంగాల్‌లోని మాల్దా, సందేశ్‌కాళి ఘటనలపై ప్రధాని విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో 'మహా ఆటవిక రాజ్యం' నడుస్తోందని, ఈ ఘటనలను టీఎంసీ బాధ్యత వహించాలని అన్నారు. బెంగాల్‌లో మమతా బెనర్జీకి కౌంట్‌డౌన్ ప్రారంభమైందని పేర్కొన్నారు.

2లో

### తమిళనాడు బోట్లపై

## ఏపీ ప్రభుత్వం ఆగ్రహం..



**నెల్లూరు: ఏప్రిల్ 05 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతంలో తమిళనాడు బోట్లు తిరగడంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సీరియస్ అయినట్లు గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ఏపీ తీర ప్రాంతంలోని బంగాళాఖాతంలోకి ఆ రాష్ట్ర బోట్లు అక్రమంగా చొరబడి చేపల వేట చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. ఈ మేరకు తమిళనాడు బోట్లను ఎదుర్కొనేందుకు టాస్క్ ఫోర్స్‌ను రంగంలోకి దింపినట్లు మంత్రి వెల్లడించారు. మన రాష్ట్ర మత్స్య సంపదను తమిళనాడు మత్స్యకారులు కొల్లగొడుతున్నారని.. అందుకే ఆధునిక స్పీడ్ బోట్ల సహాయంతో టాస్క్ ఫోర్స్ గస్తీ కాస్తోందని

2లో

# విశ్వసనీయత...

## ఆ మాట పలకడానికి జగన్ అనర్హుడు: మంత్రి అచ్చెన్నాయుడు



**అమరావతి, ఏప్రిల్ 05 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** 'పార్లమెంటులో ఎన్నో కీలక అంశాలపై రాని ఏకాభిప్రాయం.. అమరావతికి వచ్చిం ది. కానీ వైసీపీ మాత్రం వ్యతిరేకించింది' అని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. టీడీపీ

2లో

### మన్యం జిల్లాలో భూప్రకంపనలు..

## భయాందోళనలో ప్రజలు




2లో

## నీటి సంరక్షణపై 100 రోజుల యాక్షన్ ప్లాన్ ప్రకటించిన సీఎం చంద్రబాబు..

జలధార అని పేరు పెట్టి నీటి భద్రత, సంరక్షణ చర్యలను అన్నమయ్య జిల్లా అద్భుతంగా చేపట్టింది. భూగర్భ జలాలను పెద్దఎత్తున పెంచారు. స్థానికంగా ఉన్న జలవనరులను వినియోగించుకున్నారు. అన్ని చెరువులను నింపారు.. భూగర్భ జలాలను పెంచారు. అన్నమయ్య జిల్లా స్ఫూర్తితో రాష్ట్రవ్యాప్తంగా నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలి. ఫీడర్ ఛానెళ్లను క్లియర్ చేయాలి. పూడిక తీత పనులు చేపట్టాలి. గుర్రపు డెక్క తొలగించాలి. చెరువులు, కాల్వలను క్లియర్ చేయాలి. అప్పుడే ఎక్కువ నీటిని సంరక్షించుకోవచ్చు, ముంపును అరికట్టవచ్చు. అవసరమైన మేరకు చెక్ డ్యాంలను రిపేర్లు చేయాలి. కొత్త స్ట్రక్చర్లు నిర్మాణం చేపట్టాలి. భూగర్భజలాలు మరీ తక్కువగా ఉన్న చోట ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. సాగునీటి సంఘాలు వాటర్ బడ్జెట్ తయారు చేసుకోవాలి.

ఆయా సాగునీటి సంఘాల పరిధిలో నీటి లభ్యత ఏ మేరకు ఉందో అంచనా వేసుకోవాలి. ఎంత డిమాండ్ ఉందో లెక్కలు వేసుకోవాలి. మైక్రో ఇరిగేషన్ పెంచాలి.. వృథాగా నీరు పోకుండా చూడాలి. 100 రోజుల్లో మిషన్ అప్రోచ్‌తో పని చేయాలి. మన భవిష్యత్ మన చేతుల్లోనే ఉంది. కొద్దిపాటి శ్రద్ధ పెడితే నీటి సమస్య లేకుండా చేయవచ్చు. కరవు రహిత రాష్ట్రంగా మార్చవచ్చు. ఒకప్పుడు రాయలసీమ ఎడారి అవుతుందన్నారు. ఇప్పుడు హార్టీకల్చర్ హబ్‌గా మారింది. పెండింగ్ ప్రాజెక్టులను ప్రాధాన్యతల వారీగా చేపడుతున్నాం. హంద్రీ–నీవా, గాలేరు–నగరి, తెలుగు గంగా వంటి ప్రాజెక్టులను ఎన్టీఆర్ హయాంలో చేపట్టాం. ఇప్పుడు పోలవరం సహా వివిధ ప్రాజెక్టులను పూర్తి చేస్తూ నదీ జలాలను సద్వినియోగం చేసుకుంటున్నాం. ప్రతి ఎకరాకు నీళ్లు ఇవ్వాలనే సంకల్పంతో పని చేస్తున్నాం. సాగునీటి సంఘాలు కూడా అదే తరహాలో నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలి. వర్షపునీరు సంరక్షించుకోగలిగితే మంచి ఫలితాలు వస్తాయి. 2024 మే నుంచి 2025 మే వరకూ 2.20 మీటర్ల మేర భూగర్భ జలాలు పెరిగాయి.. అంటే 200 టీఎంసీల నీటిని పెంచుకోగలిగాం. ప్రజాచైతన్యం.. ప్రజల భాగస్వామ్యంతో 100 రోజుల ఉద్యమాన్ని సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లాలి' అని చంద్రబాబు సూచించారు. కాగా, నీటి భద్రత– సాగునీటి సంఘాల బాధ్యతపై సోమవారం నాడు తాడిపత్రి నియోజకవర్గం యాడికిలో కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు హాజరై నీటి సంరక్షణకు చేపట్టాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేయనున్నారు.

## మమతా బెనర్జీకి కౌంట్‌డౌన్ మొదలైంది: మోదీ

మమత మూల్యం చెల్లించుకోవాలి

సుప్రీంకోర్టు జోక్యం చేసుకున్నప్పటికీ పశ్చిమబెంగాల్‌లో పరిస్థితి చాలా దారుణంగా తయారైందని ప్రధాని విమర్శించారు. బెంగాల్ ప్రజలను టీఎంసీ లూటీ చేసిందని, మే 4న ఫలితాలు వచ్చిన తర్వాత టీఎంసీ ఇందుకు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని అన్నారు.

చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్

కేంద్రలోని బీజేపీ ఇంతవరకూ 3 లక్షల మంది సోదరీమణులను కరోడ్‌పతి దీదీలను చేసిందని, దేశం కోసం తీసుకుంటున్న నిర్ణయాల్లో మహిళలకు ప్రాధాన్యం పెరగాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఇందుకోసం తమ ప్రభుత్వం మహిళలకు లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలలో 33 శాతం రిజర్వేషన్ కల్పించే చట్టం తెచ్చిందని చెప్పారు. ఇందువల్ల 2020 లోక్‌సభ ఎన్నికల నుంచి పశ్చిమబెంగాల్‌తో సహా దేశవ్యాప్తంగా మహిళలకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. ఏప్రిల్ 16,17,18 తేదీల్లో పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు జరుపుతున్నామని చెప్పారు. మన తల్లులు, సోదరీమణులకు 40 ఏళ్లుగా చట్టసభల్లో రిజర్వేషన్ హక్కు లేకుండా పోయిందని, ఇంకా జాప్యం జరగడం సరికాదని అన్నారు. జనాభా నియంత్రణను సమర్ధవంతంగా అమలు చేసిన రాష్ట్రాలకు ఇందువల్ల ఎలాంటి నష్టం జరగదని, అన్ని రాష్ట్రాలు, అందరి హక్కుల పరిరక్షణ జరుగుతుందని భరోసా ఇచ్చారు.

టీఎంసీ సిండికేట్‌కు భయపడొద్దు

పోలింగ్ రోజున టీఎంసీ గూండాలకు భయపడవద్దని, చట్టాన్ని నమ్మండని మోదీ కోరారు. మే 4న టీఎంసీ పాలన ముగియగానే ఆ పార్టీ గూండాలు, సిండికేట్లపై చట్టం తన పని తాను చేసుకుపోతుందని అన్నారు. చొరబాటుదారులను కాపాడేందుకే ఎస్ఐఆర్ ప్రక్రియను టీఎంసీ వ్యతిరేకిస్తోందని, రాబోయే ఎన్నికలు టీఎంసీ భవిష్యత్తును నిర్ణయించనున్నాయని, ప్రజలు బీజేపీకి ఓటు వేయాలని కోరారు. 2026 అసెంబ్లీ ఎన్నికలను ఎన్నికల కమిషన్ స్వేచ్ఛగా, సజావుగా నిర్వహిస్తుందనే నమ్మకం తనకు ఉందని అన్నారు. కాగా, పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు విడతలుగా జరగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

## ఏపీ తీర ప్రాంతంలో చేపల అక్రమ వేట.. తమిళనాడు బోట్లపై ఏపీ ప్రభుత్వం ఆగ్రహం..

పేర్కొన్నారు.మెరైన్ బోట్ల ద్వారా చేపల అక్రమ వేటకు అడ్డుకట్ట వేసేందుకు సీఎం చంద్రబాబు సర్కార్ చిత్తశుద్ధితో చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి కొల్లు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రత్యేక నిధులు తెచ్చి మరీ ఏపీ మత్స్యకారులకు సబ్సిడీ ద్వారా ఉపకరణాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌పై ప్రతిపక్షం లేనిపోని ఆరోపణలు చేస్తూ అనుమానాలు సృష్టిస్తోందని మంత్రి కొల్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. జువ్వలదిన్నె హార్బర్ వద్ద సాగర్ డిఫెన్స్‌కి 7.5 ఎకరాలు మాత్రమే ఏపీ ప్రభుత్వం ఇస్తోందని తెలిపారు. పులికాట్‌లో పూడిక తొలగించేందుకు చర్యలు చేపట్టామని ఆయన చెప్పారు. కృష్ణపట్నం పోర్ట్ వద్ద జెట్టీల ఏర్పాటుకూ చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు.

ఏపీ తీరంలో తమిళనాడు, పాండిచ్చేరి బోట్ల ఆగడాలు, అక్రమ చేపల వేటని అస్సలు ఊపేక్షించవద్దని సీఎం చంద్రబాబు ఆదేశాలిచ్చారని మెరైన్ ఐజీ గోపీనాథ్ తెలిపారు. దీంతో తీరంలో 24గంటలూ గస్తీ ముమ్మరం చేసినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే 4 బోట్లలో టాస్క్ ఫోర్స్ బృందాలు ముమ్మర గస్తీ కాస్తున్నట్లు ఆయన తెలిపారు. మరో 4 బోట్లు త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు ఐజీ వెల్లడించారు. ఇటీవల కాలంలో మూడు ఇతర రాష్ట్రాల బోట్లని టాస్క్ ఫోర్స్ బృందాలు పట్టుకున్నట్లు తెలిపారు. జువ్వలదిన్నె హార్బర్‌లో మెరైన్ ఐజీ గోపీనాథ్, డీఎస్పీలు ఘట్టమనేని శ్రీనివాసరావు, గొట్టిపాటి చెంచుబాబు, శ్రీధర్, శ్రీనివాసులు, బాలిరెడ్డి పర్యటించారు. సముద్రంలో సుమారు 30 నాటికల్ మైళ్లు బోటులో వెళ్లి పరిశీలించారు.

## మన్యం జిల్లాలో భూప్రకంపనలు.. భయాందోళనలో ప్రజలు

పాడేరు, ఏప్రిల్ 05: ఆంధ్ర ఊటీ అరకు లోయతో పాటు పాడేరు నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాల్లో భూప్రకంపనలు సంభవించాయి. శనివారం రాత్రి 11.31 నిమిషాలకు ఈ భూ ప్రకంపనలు వచ్చాయి. కొన్ని సెకన్ల పాటు భూమి కంపించింది. దీంతో ఇళ్లలోని సామాన్లన్నీ చెల్లచెదురుగా పడిపోయాయి. ఒక్కసారిగా భూమి కంపించడంతో ఇళ్లలోని ప్రజలంతా భయంతో బయటకు పరుగులు తీశారు. ఈ భూకంప తీవ్రత 4.4గా ఉన్నట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ వెల్లడించింది.ఒడిశాలోని కోరాపుట్ ప్రాంతంలో భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు పేర్కొంది. ముంచంగిపుట్, హుకుంపేట, జోలాపుట్, సుజన్‌కోట తదితర ప్రాంతాల్లో సైతం భూమి కంపించినట్లు తెలుస్తోంది. గతంలో ఈ ప్రాంతంలో ఎప్పుడూ భూకంపం రాలేదని స్థానికులు చెబుతున్నారు

## విశ్వసనీయత... ఆ మాట పలకడానికి జగన్ అనర్హుడు: మంత్రి అచ్చెన్నాయుడు

కేంద్ర కార్యాలయంలో శనివారం మంత్రులు బీసీ జనార్దన్‌రెడ్డి, అనగాని సత్యప్రసాద్‌తో కలిసి ఆయన మాట్లాడారు. 'తెలుగు జాతి, అమరావతిపై జగన్‌కి ఎందుకంత కక్ష? అమరావతిని రాజధానిగా ప్రకటించినప్పుడు... అమరావతికి వ్యతిరేకం కాదన్నారు. అధికారంలోకి రాగానే 3 రాజధానులు అంటూ ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. కూటమి అధికారంలోకి వచ్చాక కేవలం 20 నెలల్లో ఆగిపోయిన రాజధాని పనులన్నింటినీ ప్రారంభించాం. విశ్వసనీయత అనే జగన్‌కు ఆ మాట మాట్లాడే నైతిక హక్కు లేదు. రాజధానిపై తడవకో మాట చెప్పే జగన్‌కు విశ్వసనీయత ఏమిటి?' అంటూ అచ్చెన్న నిగ్గదీశారు. మరో మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ, 'అమరావతే రాజధానిగా ప్రపంచమంతా అంగీకరిస్తున్నా జగన్ మాత్రం వ్యతిరేకిస్తున్నారు. 2024లో జగన్‌ని ప్రజలు ఓడగొట్టినా ఆయనలో సైకో లక్షణాలు మాత్రం పోలేదు. రాష్ట్రంపై నిత్యం విషం చిమ్మడమే జగన్, ఆయన పత్రిక పనిగా పెట్టుకున్నాయి.' అని విమర్శించారు

## బాబూ జగ్జీవన్ రామ్ సేవలను స్మరించుకుందాం - మాజీ శాసనసభ్యులు నంబూరు శంకరరావు



(క్రైమ్ కౌంటర్)( నాయక్ (పెదకూరపాడు ఆర్సి ) మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ గారి జయంతి సందర్భంగా పెదకూరపాడు నియోజకవర్గ సమన్వయకర్త,మాజీ శాసనసభ్యులు నంబూరు శంకరరావు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. సామాజిక న్యాయ పోరాట యోధుడిగా, విశిష్ట పార్లమెంటేరియన్‌గా, ప్రజాస్వామ్యవాదిగా పేరు గడించిన బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా దేశానికి వారు అందించిన సేవలను స్మరించుకుందామన్నారు.

## నరసింహారావు కుటుంబాన్ని పరామర్శించిన కొమ్మాలపాటి శ్రీధర్






క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు న్యూస్ : పెదకూరపాడు మండలం పెదకూరపాడు గ్రామంలో పొట్టి నరసింహారావు ఇటీవల మరణించగా ఆదివారం వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబసభ్యులను పరామర్శించిన పల్నాడు జిల్లా మాజీ అధ్యక్షులు, పెదకూరపాడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ . ఆయనతోపాటు నాయకులు ఉన్నారు తదితరులు ఉన్నారు .

## సుబ్బారావుకు నివాళులర్పించిన బుజ్జి



క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ : పెదకూరపాడు గ్రామ నాయకులు చెరుకూరి సుబ్బారావు మరణించగా వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నెలకుదిటి బుజ్జి . ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య , చెరుకూరి శివయ్య ఉన్నారు.

## బాబు జగజీవన్ రావ్ కి నందిగం ఘన నివాళులు



క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం : మాజీ ఉప ప్రధాని బాబు జగజీవన్ రావు119 వ జయంతి సందర్భంగా అచ్చంపేట మండల కేంద్రమైన తాసిల్దార్ కార్యాలయం వద్ద ఉన్న బాబు జగ్జీవన్ రావ్ విగ్రహం వద్ద జయంతి ఉత్సవాలు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు నందిగం ఆశీర్వాదం ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రాయుడు సాంబశివరావు జ్యోతిని వెలిగించినారు, జిల్లా కార్యనిర్వా కార్యదర్శి పాటిబండ్ల బాపిరాజు క్లస్టర్ ఇంచార్జి బత్తులశ్రీనివాసరావు పూలమాలవేసి నివాళులర్పించినారు. ఆశీర్వాదం మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రావు 50 సంవత్సరాలు పార్లమెంటు సభ్యులుగా ఉండి అనేక మంత్రి పదవులు వ్యవసాయ శాఖ, రక్షణ శాఖ, పౌర సరఫరాల శాఖ టెలి కమ్యూనికేషన్ శాఖ, న్యాయశాఖ, నిర్వహించి ఆ శాఖలకే వన్నె తెచ్చి భారత రాజ్యాంగంలోని ఉన్న హక్కులను కల్పించిన మహనీయులని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జి తీరువాయిపాటి ఆంజనేయులు మండల సేవకు కోటా చంటి టౌన్ పార్టీ సందేపోగు గాంధీ యూనిట్ ఇంచార్జ్ రేపూడి నల్లయ్య ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు బుర్రి కిరణ్ షేక్ కాసుల చిలక లక్ష్మయ్య అన్నవరపు శివశంకర్ పుసులూరి ఏడుకొండలు ఎస్ పోగు రాంబాబు షేక్ జానీ బయ్యవరపు రోశయ్య తదితరులు నివాళులర్పించారు

## ఆదర్శనీయుడు బాబూ జగ్జీవన్ రావు నంబూరు శంకర్రావు



క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం : ఆదర్శనీయుడు సేవలను స్మరించుకుందాం మాజీ శాసనసభ్యులు నంబూరు శంకరరావు మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా పెదకూరపాడు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త,మాజీ శాసనసభ్యులు నంబూరు శంకరరావు ఆయన చిత్రపటానికి ఆదివారం పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. సామాజిక న్యాయ పోరాట యోధుడిగా, విశిష్ట పార్లమెంటేరియన్‌గా, ప్రజాస్వామ్యవాదిగా పేరు గడించిన ఆయన జయంతి సందర్భంగా దేశానికి వారు అందించిన సేవలను స్మరించుకుందామన్నారు.

క్రైమ్ కౌంటర్ గుంటూరు

# గోపాలరావు కుటుంబాన్ని పరామర్శించిన కొమ్మాలపాటి






**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు న్యూస్ :** పెదకూరపాడు మండలం పెదకూరపాడు గ్రామంలో నాయకులు బెల్లంకొండ గోపాలరావు సతీమణి ఇటీవల మరణించగా వారి నివాసానికి వెళ్లి వారిని పరామర్శించిన డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ . నాయకులు తదితరులు ఉన్నారు.

# ఘనంగా జగజ్జీవన్ రావ్ జయంతి వేడుకలు





**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు నియోజకవర్గం : క్రోసూరు తెదేపా మండల నాయకుల** ఆధ్వర్యంలోబాబు జగజీవన్ రావు జయంతి సందర్భంగా జగజ్జివన్ రావు, అంబేద్కర్ విగ్రహాల వద్ద ఘనంగా జయంతి కార్యక్రమం ఆదివారం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నల్లజాల కోటి, మన్యం శ్రీనివాసరావు, అనుముల వెంకట రామిరెడ్డి, దుద్దుల యోహాను, చిలకా రవికుమార్, ఇంకా వివిధ హోదాల్లో ఉన్న నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

# చెరుకూరి సుబ్బారావుకు నివాళులర్పించిన శ్రీధర్






**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** పెదకూరపాడు మండలం పెదకూరపాడు గ్రామంలో చెరుకూరి సుబ్బారావు మరణించగా వారి నివాసానికి వెళ్లి వారి భౌతికాయానికి పూలమాలవేసి నివాళులర్పించిన డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ . నాయకులు రమేష్, హాస్పటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ అన్నా ప్రసాద్, సీనియర్ నాయకులు కృష్ణమనేని చిన్న, తదితరులు.

# బాబు జగజ్జీవన్ రావ్ జయంతి





**క్రోసూరు క్రైమ్ కౌంటర్ పోతుగంటి నాగేశ్వరరావు** బాబు జగజీవన్ రావు గారి జయంతి సందర్భంగా క్రోసూరు జగజ్జివన్ రావు అంబేద్కర్ గారి విగ్రహాల వద్ద ఘనంగా జయంతి ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కాంద్ర కాశి గారు మన్న శ్రీనివాసరావు దుద్దుల ఆహ్వానం అనుముల వెంకటరామిరెడ్డి షేక్ సలాం షేక్ కర్మల మురళి బండారు మైసూర్ బాబు తదితర నాయకులు పాల్గొన్నారు

# జగజీవన్ రావుకి ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ :** మాజీ ఉప ప్రధాని బాబూ జగజ్జీవన్ రావు జయంతి సందర్భంగా వైకుంఠపురంలో ఘన నివాళులు అర్పించిన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ .సామాజిక న్యాయం, సమానత్వానికి జీవితాంతం కృషి చేసిన మహోన్నత నాయకుడు జగజ్జీవన్ రావుగారన్న ఎమ్మెల్యే.అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్న ఎమ్మెల్యే.ఆయన ఆశయాలు నేటి తరానికి మార్గదర్శకమన్న ఎమ్మెల్యే. సమాన హక్కులు అందరికీ అందే సమాజం నిర్మాణమే నిజమైన నివాళి అన్న ఎమ్మెల్యే.ప్రజాసేవలో జగజ్జీవన్ రావుగారి నిబద్ధత ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమన్న ఎమ్మెల్యే. కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు జానీ, జబర్దస్త్ ఆర్టిస్ట్ అండ్ కమెడియన్ ఇమ్మానుయేల్, మండల పార్టీ అధ్యక్షులు మంచినేని రాజా , మాజీ ఎంపీపీ పెనుముచ్చు రామకృష్ణ, రామకృష్ణ, మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఈస్టర్ పండగ శుభాకాంక్షలు తెలియజేసిన ఎం ఎల్ ఎ కొండయ్య



**చీరాల, ఏప్రిల్ 5 (క్రైమ్ కౌంటర్):** ఈస్టర్ పండుగ సందర్భంగా చీరాల పట్టణంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య క్రైస్తవ సోదర, సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. చీరాలలోని సెయింట్ మర్క్స్ సెంటినరీ లుథరన్ చర్చిలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ, మరణాన్ని జయించిన లోక రక్షకుడు యేసు క్రీస్తు పునరుత్థానాన్ని సూచించే పవిత్ర దినమే ఈస్టర్ అని పేర్కొన్నారు. ఈ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం, శాంతి, సంతోషాలను నింపాలని ఆకాంక్షిస్తూ, క్రైస్తవ సోదర సోదరీమణులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే యేసు ప్రభువు ఆశీర్వాదాలు ప్రతి కుటుంబంపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు

# పదవీకాలం ముగిసిన సర్పంచ్ లకు ఘన సన్మానం.జగన్మోహన్ రెడ్డిని తిరిగి మరల ముఖ్యమంత్రిని చేసే వరకు మిశ్రమించం - డాక్టర్. గోపిరెడ్డి.

**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట ప్రతినిధి (జి.యం.కె.)–** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో నరసరావుపేట నియోజకవర్గం లోని నరసరావుపేట మరియు రొంపిచర్ల మండల గ్రామాల పదవీకాలం ముగిసిన సర్పంచ్ లకు శాలువాలు,పూల దండలతో ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ సన్మాన కార్యక్రమ సభలో రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంటలెక్చువల్ విభాగం కార్యదర్శి ఈఎం స్వామి మాస్టర్ అధ్యక్షతన దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ఆయనకు ఘనంగా నివాళులర్పించి ఈ సన్మాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ

పార్టీకి,ప్రజలకు సేవ చేసిన సర్పంచులను వైయస్సార్ పార్టీ అధిష్టానం ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని సర్పంచ్ గా పదవీకాలం ముగిసినప్పటికిని వారు తమ సేవలను పార్టీకి అందించి తిరిగి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకునే వరకు బాధ్యతగా పనిచేయాలని రాబోయే మన ప్రభుత్వంలో మీ అందరికీ సముచిత స్థానం ఉంటుందని గత ప్రభుత్వంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి అనేక మంచి పనులు చేసినప్పటికీ అధికారం కోల్పోవడం జరిగిందని మన ప్రభుత్వ హయాంలో చేసిన మంచి పనుల్లో ప్రస్తుత కూటమి ప్రభుత్వం




1% కూడా చేయలేదని పేదలకు ఒక సెంటు స్థలం కూడా ఇవ్వలేదని కొత్తగా ఒక పెన్షన్ కూడా ఇవ్వకపోగా 5 లక్షలకు పైగా పాత పెన్షన్లను తీసివేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్క సర్పంచ్ తిరిగి మరలా జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి గా గెలిపించుకోవడమే లక్ష్యంగా పనిచేయాలని ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో నరసరావుపేట రొంపిచర్ల మండలాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



క్రోసూరు క్రైమ్ కౌంటర్ పోతుగంటి నాగేశ్వరరావు వైఎస్ఆర్ పార్టీ ఆధ్వర్యంలో క్రోసూరు బాబు జగజీవన్ రామ్ జయంతి సందర్భంగా పెదకూరపాడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నంబూరు శంకరరావు పిలుపు మేరకు పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ సిలక శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఆదివారం క్రోసూరులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహాల సెంటర్ వద్ద బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి అనంతరం కేక్ కట్ చేసిన అనంతరం శ్రీకాంత్ మాట్లాడుతూ. బాబు జగజీవన్ రామ్ సంఘసంస్కర్త. స్వాతంత్ర సమరయోధుడు. సమాజములో అణగారిన వర్గాల సంక్షేమం కోసం. దేశ అభివృద్ధి కోసం. అలుపెరగని కృషిచేసిన మహానేత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ అన్నారు ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం బాబు జగజీవన్ రామ్ కు భారతరత్న బిరుదు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు వైసిపి మండల పార్టీ అధ్యక్షులు వెలదీ అప్పారావు. ప్రజా పరిషత్తు అధ్యక్షులు పెరుమాళ్ళపల్లి కోటయ్య. జడ్పిటిసి జమీల గఫూర్. ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గార్లపాటి దాసు. జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు తిప్పిరెడ్డి అప్పిరెడ్డి. ఎంపీటీసీ చిలకా రవి. వేజెండ్ల రవి. చిలకా భాస్కరరావు. మేదర రోశయ్య. నలగొండ వెంకయ్య. కంచర్ల అచ్చితరావు. మండలపు నాగయ్య. ఫైర్ ద దేవదాసు. శిఖ తిమోతి. చిలక చిన్న. షేక్ శుకూర్. తేజ. పందిటి దేవయ్య. ఏడుకొండలు మొదలగువారు.

# వేటపాలెంలో 'శిరోరక్ష - ప్రాణరక్ష' అవగాహన ర్యాలీ



వేటపాలెం, ఏప్రిల్ 5( క్రైమ్ కౌంటర్): రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు వేటపాలెం పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో 'శిరోరక్ష -- ప్రాణరక్ష' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని వేటపాలెం ఎస్ఐ పి జనార్ధన్ నేతృత్వంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సిన అవసరంపై అవగాహన కల్పిస్తూ బైక్ ర్యాలీ నిర్వహించారు. వేటపాలెం గ్రామంలోని క్లాక్ టవర్ సెంటర్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ రావూరి రోడ్డు, కుందేరు రోడ్డు మీదుగా జాతీయ రహదారి--216 వరకు సాగి, వేటపాలెం -- పొట్టి సుబ్బయ్య పాలెం హైవే జంక్షన్ వద్ద ముగిసింది. పోలీసులు మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో హెల్మెట్ ధరించడం కీలకమని తెలిపారు. హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణాలను రక్షించుకోవచ్చని, అందువల్ల ప్రతి ద్విచక్ర వాహనదారు తప్పనిసరిగా హెల్మెట్ వినియోగించాలని సూచించారు. ప్రజలందరూ ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ, సురక్షిత ప్రయాణానికి సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# కళాకారులను సన్మానించిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం : శ్రీ శ్రీనివాస నాటక కళా సమితి ఆధ్వర్యంలో అచ్చంపేట మండలం పెదపాలెం గ్రామంలో జరిగిన నాటక ప్రదర్శన కార్యక్రమంలో పాల్గొని కళాకారులను సన్మానించిన పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ . ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు వసంత నాగేశ్వరావు , మండల పార్టీ అధ్యక్షులు నందిగాం ఆశీర్వాదం, పాడిబండ్ల బాపిరాజు, గంధం కోటేశ్వరరావు,, ఎడ్లపల్లి బుచ్చిబాబు, మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబు జగజీవన్ రామ్ జయంతి సందర్భంగా నివాళులు

చీరాల, ఏప్రిల్ 5 (క్రైమ్ కౌంటర్): స్వాతంత్ర సమరయోధుడు, సంఘ సంస్కరణకర్త, భారత దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా చీరాల పట్టణంలో ఘనంగా నివాళులు అర్పించారు.

చీరాల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కరణం వెంకటేష్ బాబు ఆదేశాల మేరకు, పార్టీ పట్టణ అధ్యక్షుడు యాతం మేరీ బాబు ఆధ్వర్యంలో కామధేను కాంప్లెక్స్ ఎదుట ఉన్న డాక్టర్ బాబు జగజీవన్ రామ్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు వాసిమళ్ల వాసు, చీరాల మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ బోనిగల జయసన్ బాబు, నియోజకవర్గ బూత్ కమిటీ చైర్మన్ శిఖా సురేష్, వేటపాలెం మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగా మహేష్, బాపట్ల జిల్లా యువజన విభాగ ఉపాధ్యక్షుడు కోడూరి ప్రసాద్ రెడ్డి, జిల్లా విద్యార్థి విభాగ ఉపాధ్యక్షుడు గోసాల అశోక్, వైఎస్ఆర్సీపీ పట్టణ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పోతురాజు, మున్సిపల్ విభాగ సభ్యుడు కంచర్ల చక్రవర్తి, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి తేళ్ల రాంబాబు, బీసీ సెల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గోలి గిరి తదితర నాయకులు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బాబు జగజీవన్ రామ్ సేవలను



స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు.

# బాబు జగ్జీవన్ రామ్ కి ఘన నివాళులు పాల్గొన్న గజ్జల





క్రైం కౌంటర్ కోటేశ్వరరావు సత్తెనపల్లి నియోజకవర్గం : బాబు జగజీవన్ రామ్ కి నివాళులర్పించిన సమన్వయకర్త డాక్టర్ గజ్జలస్వాతంత్ర సమరయోధులు సంఘసంస్కర్త బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని సత్తెనపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి ముందుగా సత్తెనపల్లి పట్టణంలోని అమరావతి బస్టాండ్ వద్ద ఉన్న బాబు జగ్జీవన్ రామ్ కి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుధీర్ భార్గవ రెడ్డి మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ స్వతంత్ర సమరయోధులు సంఘసంస్కర్త భారతదేశానికి ఎక్కువ కాలం కేంద్ర మంత్రిగా పనిచేశారని వారి సేవలు మన దేశానికి ఎంతగానో దోహదపడ్డాయని జగ్జీవన్ రామ్ ప్రముఖంగా 'బాబూజీ' అని పిలవబడే దళిత నాయకుడు అని ఆయన ఉప ప్రధానిగా కూడా పనిచేశారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలికలు రేపాల శ్రీనివాసరావు , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ మండల గ్రామ వార్డు పార్టీ అనుబంధ విభాగాల బాధ్యులు ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్య నాయకుల సమావేశంలో గజ్జల, పిన్నెల్లి, రేపాలా







క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు సత్తెనపల్లి నియోజకవర్గం : సత్తెనపల్లి నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్న సమన్వయకర్త డాక్టర్ గజ్జల, పల్నాడు జిల్లా అధ్యక్షుడు పిన్నెల్లి, పరిశీలికులు రేపాల సత్తెనపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్న పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి పరిశీలికులు రేపాల శ్రీనివాసరావు , ముందుగా నియోజకవర్గ లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచుల పదవీకాలం ముగిసినందున వారిని ఘనంగా సన్మానించిన సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో దుర్మార్గపు పాలన కొనసాగుతుందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారని వచ్చేది జగనన్న ప్రభుత్వమేనని ఈసారి జగనన్న 2.0 కార్యకర్తలు చూస్తారని తెలియజేశారు. నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు మోసపూరిత హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత అధికారాన్ని అడ్డం పెట్టుకొని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను బెదిరించడం అక్రమ కేసుల్లో ఇరికించటం వంటివే గాని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని కార్యకర్తలందరూ మనోధైర్యంతో కలిసి పని చేద్దామని వచ్చేది జగనన్న ప్రభుత్వమేనని తెలియజేశారు. నియోజకవర్గ పరిశీలికులు రేపాల శ్రీనివాసరావు మాట్లాడుతూ పార్టీకి కష్టపడి పనిచేసే వారికి గుర్తింపు ఉంటుందని నాయకులు కార్యకర్తలు కలిసి భేదాభిప్రాయాలు లేకుండా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అందరం కలిసి పనిచేసి వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రిగా సత్తెనపల్లిలో సుధీర్ భార్గవ రెడ్డి నీ ఎమ్మెల్యేగా చేసుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ మండల గ్రామ వార్డు పార్టీ అనుబంధ విభాగాల బాధ్యులు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బూత్ కమిటీ సమావేశంలో పాల్గొన్న గజ్జల



క్రైం కౌంటర్ కోటేశ్వరరావు సత్తెనపల్లి నియోజకవర్గం : నియోజకవర్గ బూత్ కమిటీ సమావేశ కార్యక్రమంలో పాల్గొన్న సమన్వయకర్త డాక్టర్ గజ్జల సత్తెనపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు నియోజకవర్గ బూతు కమిటీ సభ్యుల సమావేశంలో పాల్గొని దిశా నిర్దేశం చేసిన సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుదీర్ భార్గవరెడ్డి ముందుగా నియోజకవర్గ పరిశీలకులుగా బాధ్యతలు స్వీకరించిన రేపాల శ్రీనివాసరావుఈ సందర్భంగా సుధీర్ భార్గవ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఓటు ముఖ్యమైనదని మీ పరిధిలోని బూత్ లలో జరిగే ఓటర్ల మార్పులను, చేర్పులను గమనించాలని అభ్యంతరాలు ఉన్న ఎడల ఈఆర్వో కి తెలియజేయాలని సూచించారు. పరిశీలికులు రేపాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఓటర్ల వెరిఫికేషన్ జరుగుతుందని తద్వారా మీ బూత్ ఓటర్ల లిస్టులో మన కార్యకర్తల ఓటర్ల జాబితా జాగ్రత్తగా పరిశీలన చేయాలని మార్పులు ఉన్నయెడల సరిచేయించవలసిన బాధ్యత మీపై ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ మండల గ్రామ బూత్ కమిటీ అధ్యక్షులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్రైం కౌంటర్ ప్రకాశం

సోమవారం 06 ఏప్రిల్ 2026


# పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ ఎం ఎల్ ఏ ఇంటూరి

**ఉలవపాడు క్రైం కౌంటర్ ప్రతినిధి**,మీ భూమి – మీ హక్కు కార్యక్రమంలో భాగంగా మండలం లోని చాకిచెర్ల పంచాయతీలో 532 మందికి రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదివారం పంపిణీ చేశారు. పంచాయతీలో 1671 పాస్ పుస్తకాలకు గాను, ప్రస్తుతానికి ఎలాంటి తప్పులు లేకుండా 532 పుస్తకాలను రైతులకు అంద జేశామని చెప్పారు. మిగిలిన పుస్తకాలలో తప్పులను సరిచేసి రైతులకు త్వరలోనే అందిస్తామన్నారు. గత వైసిపి పాలనలో చేతగానితనంతో నిర్వహించిన రీసర్వే కారణంగానే రైతులకు ఇబ్బందులు వచ్చాయని విమర్శించారు. మన పూర్వీకుల ఆస్తులకు సంబంధించిన పుస్తకాలపై జగన్ ఫోటోలనువేసి తుగ్లక్ అనిపించుకున్నాడని అన్నారు. అలాంటి తలతిక్క పనులు చేసినందుకే, 11 సీట్లకు పరిమితం చేశారని గుర్తుచేశారు.రైతులు, రైతుకూలీల బాగుకోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంతో కష్టపడుతున్న విషయాన్ని రైతులు గమనించాలని కోరారు. ఆయన అనుభవమే రాష్ట్రానికి శ్రీరామరక్ష అన్నారు. ప్రస్తుతం క్యూఆర్ కోడ్ ముద్రించిన పుస్తకాలు ఇస్తున్నామని, దానిద్వారా రైతులు తమ భూముల వివరాలను తెలుసుకోవచ్చన్నారు. క్యూ ఆర్ కోడ్ కారణంగా అక్రమాలు జరిగేందుకు వీలులేదన్నారు.రీసర్వే తప్పులను సరిచేసి, రైతులకు న్యాయం చేయడం కోసం త్వరలోనే అధికారులు గ్రామసభలు నిర్వహిస్తారని తెలియజేశారు. రెవెన్యూ అధికారులు రైతు సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి పెట్టాలనిసూచించారు.ఇంతకుముందు గ్రామానికి వచ్చిన ఆయనకు పార్టీ నేతలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ రవికుమార్, మండల టిడిపి అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, గ్రామ పార్టీ



అధ్యక్షుడు మిరియం మల్లికార్జున, నీటి సాగునీటి సంఘం అధ్యక్షురాలు ఎందేటి సుశీల, గంటా శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు సుదర్శి శ్రీను, కొప్పోలు రవి, మిరియం భాస్కర్, పాములపాటి శ్రీనివాసులు, తుళ్లూరి భాస్కర్, పున్నేపల్లి రవి, పేరయ్య, మోహన్, తాటితోటి రవి, చిన్నపాలెం పోతురాజు, రఘు, మానికల వెంకటేశ్వర్లు, ఆవుల వాసు, యనమల రామారావు, రమేష్, పుల్లా వెంకట్, నరసింహనాయుడు, బెల్లం వెంకటరమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవరావు జయంతి



**వలేటివారిపాలెం క్రైశీ కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,** మండలంలో గల అంక భూపాలపురశీ ఎస్సీ కాలనీలో డాక్టర్ బాబు జగజ్జీవన్ రావు జయంతి వేడుకలు మంగి సురేష్ మంగి జకరయ్య ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ అడ్వకేట్ పెగడ శ్రీనివాసులు హాజరయ్యారు. డాక్టర్ బాబు జగజ్జీవన్ రావ్ చిత్రపటానికి పూలమాలలను వేసి నివాళులర్పించారు. ఆయన డాక్టర్ బాబు జగజ్జీవన్ రావ్ భారతదేశానికి చేసిన సేవలు మరువలేని లేనివి అని అన్నారు. మంగి జకరయ్య మాట్లాడుతూ డాక్టర్ బాబు జగజ్జీవన్ రావు జయంతి వేడుక ప్రతి భారతీయ పౌరుడికి అవసరం ఎంతైనా ఉందని భారతదేశంలో వెనుకబడిన వర్గాలకు ఆయన చేసిన సేవలను చిరస్మరణీయంగా ఉన్నాయని ప్రతి ఒక్క భారతీయ పౌరుడు ఆయనను స్మరించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువ నాయకులు పెగడ మోహన్ కుమార్ చెంచు శ్రీనివాసులు పంది లక్ష్మీనారాయణ బక్కమంతల మాల్యాద్రి పెగడ మారుతి పెగడ తిరుపాలు మంగి తెల్లయ్య మల్లెల అంకయ్య మంగి కొండయ్య మంగి డానియల్ మంగి నరసింహ మంగి లాజర్ మంగి రమేష్ మల్లెల అబ్రహం ఆరు ముళ్ళ మేరి బాబు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నీతి శతక పద్య కంఠస్థ పోటీలకు శిక్షణ

## -శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి



**ఒంగోలు క్రైశీకౌంటర్ ప్రతినిధి**,బాలవిహార్ విద్యార్థులకు శిక్షణ ఇవ్వడంతో పాటు నీతి శతక పద్య కంఠస్థ పోటీలను నిర్వహించనున్నట్లు శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి వెల్లడించారు. ఆదివారం స్థానిక కుర్తాళం శ్రీ సిద్దేశ్వరి పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం గో క్షేత్ర భవన్ లో చిన్మయ మిషన్ తోడ్పాటుతో నిర్వహిస్తున్న శ్రీగిరి బాలవిహార్ శిక్షణా తరగతులలో ఆమె పాల్గొని ప్రసంగించారు.

విద్యార్థులు పురాణ విజ్ఞానంతో పాటు హైందవ సంస్కృతికి సంబంధించిన వేదాలు ఉపనిషత్తులు భారత భాగవత రామాయణ కావ్యాలతో పాటు జ్ఞాన గీత అయిన భగవద్గీత శ్లోకాలను చక్కగా నేర్చుకోవాలని కోరారు,.బాల విహార్ విద్యార్థులు గోవింద నామాలు హనుమాన్ చాలీసా.. భగవద్గీత శ్లోకాలతో పాటు ప్రముఖ కవులు రాయప్రోలు సుబ్బారావు రచించిన ఏ దేశమేగినా ఎందుకాలిడినా ఏ పీఠ మెక్కినా ఎవ్వరెదురైన పొగడరా నీ తల్లి భూమి భారతిని నిలపరా నీ జాతి నిండు గౌరవము వంటి దేశభక్తి గేయాలను,.శంకరంబాడి సుందరాచారి విరచిత మా తెలుగు తల్లికి మల్లెపూదండ గేయాన్ని చక్కగా ఆలపించారు. పురాణ కథ లను తెలియ చెప్పారు, అంత్యాక్షరి పోటీలో ఉత్సాహంతో పాల్గొన్నారు, రామాయణ కథల పుస్తకంలోని చిత్రాలకు రంగులు అద్దారు. కూచిపూడి నృత్యంతో పాటు కరాటేలో తమ అభినివేశాన్ని వెల్లడించారు.

శ్రీ గిరి దేవస్థానం నిర్వాహకులు కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులతో పాటు భక్తులకు శ్రీవారి ప్రసాదాలను అందజేశారు. శ్రీగిరి దేవస్థానంచిన్మయ మిషన్ సంయుక్త నిర్వహణలో ప్రతి ఆదివారం శ్రీగిరి గో క్షే త్రంలో నిర్వహిస్తున్న శ్రీగిరి బాలవిహార్ శిక్షణా తరగతులను

విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# ఎంవిఐ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**క్రైం కౌంటర్ ప్రతినిధి టి.నాగ బ్రహ్మం కందుకూరు రూరల్,**భారత దేశ మాజీ ఉప ప్రధాని సామాజిక సంఘసంస్కర్త ఉద్యమకారుడు ఆనాడు అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గ 119వ జయంతి కార్యక్రమం ఎం ఐ విఆధ్వర్యంలో ఆ మహనీయునికి నాయకులు అందరూ పూలమాలలను వేసి నివాళు లర్పించారు. లిఈ కార్యక్రమం లో అధ్యక్షులు షైక్ మహబూబ్ బాషా,ముప్పావరపు కిషోర్, గాండ్ల హరిప్రసాద్, హబీబుల్లా, ఎం వి నయీముల్లా, నజీమ్, అలంకార్, జీలాని, మదార్, మునీర్, రహమతుల్లా,నయీమ్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

# జగజ్జీవన్ రామ్ కు ఘననివాళి



**ఉలవపాడు క్రైం కౌంటర్ ప్రతినిధి,**మాజీ ఉపప్రధాని జగజ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా మండలం లోని చాకిచెర్ల గ్రామంలో ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పూలమాలలను వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక యువత ఏర్పాటు చేసిన కేక్ ను ఆయన కట్ చేసి, వారికి తినిపించారు. దళితుల అభివృద్ధికి జగజ్జీవన్ రామ్ చేసిన సేవలనుకొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షుడు మిరియం మల్లికార్జున, సుదర్శి శ్రీను, స్థానిక నేతలు పున్నేపల్లి పేరయ్య, పున్నేపల్లి రవి, మోహన్ రావు, కొండు , రేవంత్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# సొమ్ము కొట్టు.. ఎఫ్‌సీ పట్టు!

**అవినీతి కేంద్రాలుగా వాహనాల ఏటీఎస్‌లు**

**టెస్టింగ్‌కు బండి సెంటర్‌కు రాకున్నా.. యథేచ్ఛగా ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు జారీ**

**పరీక్షల్లో ఫెయిలైనా లంచాలతో కవరింగ్**

**వసూలు చేసేది ఏజెంట్లు.. వాటాలు అందరికీ..**

**అక్రమాలకు రవాణా శాఖ అధికారుల సహకారం**

**ఫిట్‌నెస్ లేని వాహనాలతో గాల్లో ప్రజల ప్రాణాలు**



రోడ్డు ప్రమాదాలను నియంత్రించి.. ప్రయాణికుల ప్రాణాలకు భరోసా కల్పించాలన్న సదుద్దేశంతో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషన్లు (ఏటీఎస్) అవినీతి కేంద్రాలుగా మారిపోయాయి. వాహనాలు తప్పనిసరిగా టెస్టింగ్‌కు వచ్చి, పరీక్షలో పాసైతేనే ఫిట్‌నెస్ సర్టిఫికెట్ (ఎఫ్‌సీ) జారీ చేయాల్సి ఉండగా.. లంచాలు పుచ్చుకొని ప్రైవేటు ఏజెంట్ల సిఫారసుతో ఇచ్చేస్తున్నారు. వాహనం ఎక్కడో ఉండి టెస్టింగ్‌కు రాకపోయినా లేదా ఫెయిలైనా ఎఫ్‌సీ జారీ చేసేస్తున్నారు. ఇందుకు సహకరించిన రవాణా శాఖ అధికారులకు సైతం వాటాలు ఇస్తూ.. ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్నారు. రాష్ట్రంలోని ప్రైవేటు ఏటీఎస్‌లలో దాదాపు అన్నిచోట్లా ఇదే పరిస్థితి ఉందని వాహనాల యజమానులు కొందరు చెబుతున్నారు. రోడ్డు ప్రమాదాల్లో ఏటా అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు. దీనిపై కారణాలను అన్వేషించిన కేంద్ర రవాణా శాఖ తగిన చర్యలకు ఉపక్రమించింది. వాహనం ఫిట్‌నెస్‌తో ఉంటే ప్రమాదాలు తగ్గుతాయని, మాన్యువల్ ఫిట్‌నెస్ పరీక్షలో ఎంవీఐలు అవినీతికి పాల్పడి, అడ్డగోలుగా సర్టిఫికెట్లు జారీ చేస్తుండడంతో కేంద్రం దేశవ్యాప్తంగా ఏటీఎస్‌లు ఏర్పాటు చేసింది.

అన్ని రాష్ట్రాల్లో ఆటోమేటిక్ ఫిట్‌నెస్ స్టేషన్లను ప్రైవేటు భాగస్వామ్యంతో ఏర్పాటు చేయించి, మాన్యువల్‌గా కాకుండా మిషనరీ ద్వారా పరీక్ష చేయించడం ద్వారా సరైన కండిషన్‌లో ఉన్న వాహనాలే రోడ్డుపైకి వచ్చే అవకాశం ఉంటుందని భావించింది. భారీ వాహనానికి (బస్సు, లారీ) రూ.వెయ్యి ఫీజు, సర్టిఫికెట్ కోసం మరో రూ.200, సర్వీస్ ఛార్జి రూ.120 కలిపి మొత్తం రూ.1320 వసూలు చేయాలి. క్యాబ్‌లు, కార్లు, ఆటోలు, ఇతర చిన్న వాహనాలకు రూ.860 నుంచి రూ.920 వసూలు చేస్తారు. ఈ మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లించకుండా, ఏటీఎస్‌లే తీసుకుని వారి పెట్టుబడి రికవరీ అయ్యాక అందులో ప్రభుత్వానికి ఒప్పందం మేరకు కొంత శాతం మేర చెల్లింపులు చేస్తారు. ఇందులో ఎంవీఐల పాత్ర నామమాత్రం చేసి, పర్యవేక్షణను జిల్లా స్థాయి రవాణా అధికారికి అప్పగించారు.

అన్ని ఎఫ్‌సీల జారీ ఎలా సాధ్యం?

ఫిట్‌నెస్ టెస్టు ఒక వాహనాన్ని అన్నివిధాలా ఆటోమేటిక్ పరీక్ష చేయాలంటే కనీసం 15 నిమిషాలు పడుతుంది. అంటే గంటకు నాలుగు మించి పెద్ద వాహనాలు, చిన్నవైతే ఐదారుకు దాటే పరిస్థితి లేదు. రోజుకు పన్నెండు గంటల పాటు పరీక్షలు చేస్తే ఒక ట్రాక్‌పై పెద్దవి 48–50 చేయవచ్చు. చిన్న వాహనాలను అయితే 72–75 వరకూ పరీక్షించవచ్చు. అందులో కనీసం 20 శాతం ఫెయిల్ అయ్యేవి ఉంటాయి. ఈ లెక్కన రోజుకు పెద్దవి 40 లోపు, చిన్నవి 60 లోపు వాహనాలకు ఎఫ్‌సీ జారీ అవుతాయి! అవి కూడా రెండు ట్రాక్‌లు ఉంటేనే! ఒకే ట్రాక్‌లో అయితే ఇందులో సగం మాత్రమే ఎఫ్‌సీ అవుతాయి. అయితే ఇందుకు విరుద్ధంగా రాష్ట్రంలోని ఏటీఎ?సలలో 100 నుంచి 200 వరకు ఎఫ్‌సీలు చేస్తున్నారు. అందులోనూ ఏజెంట్ల నుంచి వచ్చే సిఫారసులవే దాదాపు ఉన్నాయని తెలిసింది.

బండి లేకుండానే ఫిట్‌నెస్ టెస్టు!

మన రాష్ట్రంలో విజయవాడలో లారీలు ఎక్కువగా ఉంటాయి. నేషనల్ పర్మిట్‌తో ఇక్కడి నుంచి ఎక్కడెక్కడో తిరుగుతుంటాయి. చేపల లోడుతో కోల్‌కతాకు వెళ్లిన లారీలకు ఇక్కడ ఎఫ్‌సీ అవుతోందని లారీ డ్రైవర్లే చెబుతున్నారు. అదెలా సాధ్యమని అడిగితే, వాట్స?స్పలో పేపర్లు పంపిస్తే ఏజెంట్ అన్నీ చేస్తున్నాడని బదులిస్తున్నారు. గత ఆర్నెల్లలో విజయవాడలో ఎఫ్‌సీ జారీ అయిన వాహనాల జీపీఎస్ లేదా టోల్‌గేట్ల పాసింగ్‌ను పరిశీలిస్తే.. ఎన్ని వాహనాలు ఎఫ్‌సీకి రాకుండా పాసయ్యాయో తెలిసిపోతుందని చెబుతున్నారు. గతంలో ఎంవీఐలు ప్రభుత్వానికి చెల్లించే ఫీజు కాకుండా రూ.వెయ్యి నుంచి రూ.3 వేలు తీసుకుంటే.. ఇప్పుడు రూ.5 వేలకు తగ్గకుండా వసూలు చేస్తున్నట్లు తెలిసింది. అందులో ఏటీఎస్ యజమానులకు రూ.3 వేలు, రవాణా శాఖ అధికారులకు రూ.వెయ్యి నుంచి రూ.1500, మిగతా సొమ్మును ఏజెంట్లు తీసుకొంటున్నట్లు కొంత మంది లారీ డ్రైవర్లు వివరిస్తున్నారు.

మాకూ నెల మామూళ్లు ఇవ్వాలి..

ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతోన్న ఏటీఎ?సలలో అవినీతిని అరికట్టేందుకు చర్యలు తీసుకోకపోగా.. ప్రభుత్వానికి చెందిన ఓ కీలక నేత కార్యాలయ ఉద్యోగి ఒకరు ఏటీఎస్‌ల నిర్వాహకులకు ఫోన్లు చేసి వాటా అడుగుతున్నట్లు తెలిసింది. 'మాకూ నెలనెలా కొంత చొప్పున పంపండి.. మీరూ బాగుండాలి.. మేమూ బాగుండాలి' అంటూ వసూళ్లు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాగా, ప్రభుత్వమే సొంతంగా నిర్వహించేందుకు విశాఖపట్నంలో రూ.16 కోట్ల ఖర్చుతో 8 ఏళ్ల క్రితం ఏటీఎస్ నిర్మాణం మొదలు పెట్టింది. ఇప్పటి వరకూ అది పూర్తయి, ఎఫ్‌సీలు జారీ చేసే పరిస్థితికి రాకపోవడం గమనార్హం.

# ఢిల్లీకి తమిళనాడుకు మధ్య జరుగుతున్న ప్రజాస్వామ్య పోరు ఇది: స్టాలిన్



**ఏప్రిల్ 05 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** విరుధునగర్: రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికలు ఢిల్లీకి తమిళనాడుకు మధ్య జరుగుతున్న ప్రజాస్వామ్య పోరాటమని రాష్ట్ర ముఖ్యమంత్రి, డీఎంకే చీఫ్ ఎంకే స్టాలిన్ అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో డీఎంకే ప్రకటించిన సంక్షేమ పథకాలతో సమాజంలోని అన్ని వర్గాలకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. తమిళనాడు పామ్ ఆయిల్ వర్కర్స్ వెల్ఫేర్? బోర్డులో నమోదు చేసుకున్న పామ్ ఆయిల్ వర్కర్లందరికీ బీమా సౌకర్యం కల్పిస్తామని, వారి కుటుంబాలకు విద్య, వైద్య అవసరాల కోసం ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. తమ మేనిఫెస్టోతో 6 నుంచి 60 ఏళ్ల వరకూ మహిళలు, పురుషులు, యువకులు, సీనియర్ సిటిజన్లు అందరికీ మేలు జరుగుతుందని చెప్పారు. హామీలు ఎవరైనా ఇవ్వవచ్చని, కానీ డీఎంకే ఇచ్చే హామీలనే ప్రజలు విశ్వసిస్తారని ధీమా వ్యక్తం చేశారు. తమిళనాడు ప్రయోజనాలకు ఎన్డీయే విరోధితమిళనాడు ప్రయోజనాలకు ఎన్డీయే పూర్తి వ్యతిరేకి అని, తమిళ సంస్కృతిని ఎన్నికల ప్రచారంలో ఆ పార్టీ దుయ్యబడుతోందని స్టాలిన్ విమర్శించారు. కె.కామరాజ్, పెరియార్ ఈవీ రామస్వామి వంటి నేతలను కూడా విడిచిపెట్టడం లేదన్నారు. తమిళనాడు అభివృద్ధిని అడ్డుకునేందుకే బీజేపీతో ఎడప్పాడి కె.పళనిస్వామి పొత్తు పెట్టుకున్నారని విమర్శించారు. ఇది విస్తృత సైద్ధాంతిక పోరాటమని, డీఎంకే సారథ్యంలోని కూటమి కేవలం రాజకీయ విజయం కోసం కాకుండా తమిళనాడు భవిష్యత్తు కోసం పోరాడుతోందని అన్నారు. ఢిల్లీకి తమిళనాడుకు మధ్య జరుగుతున్న ఈ పోరాటంలో సెక్యులర్ ప్రొగ్రెసివ్ అలెయెన్స్‌కు ప్రజలు మద్దతివ్వాలని కోరారు.

ద్రవిడియన్ మోడల్ 2.0 ప్రభుత్వం గతంలో సాధించిన సాధించిన విజయాలను అధిగమించి, తమిళనాడు సంక్షేమం, అభివృద్ధికి పాటుపడుతుందని స్టాలిన్ భరోసా ఇచ్చారు. కాగా, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఈనెల 23న ఒకే విడతలో జరగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

# విచ్చలవిడిగా వేట సాగిస్తున్న తమిళ జాలర్లు

## వారి మరబోట్లతో నష్టపోతున్న రాష్ట్ర మత్స్యకారులు
## రేపు నాలుగు జిల్లాల మత్స్యకారుల సమావేశం



**ఏప్రిల్ 05 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** కొత్తపట్నం, : సముద్రంలో చేపల వేట ఏపీ, తమిళనాడు మత్స్యకారుల మధ్య వివాదాలకు దారితీస్తోంది. ఈ వివాదాలు ఎప్పటి నుంచో ఉన్నా.. ఇటీవల మరింత ఎక్కువయ్యాయి. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తమిళనాడు మరబోట్లు తీరంలో తిరుగుతూ స్థానిక మత్స్యకారుల వలలు, బోట్లను ధ్వంసం చేస్తున్నాయి. గురువారం తమిళనాడుకు చెందిన 6మరబోట్లు ప్రకాశం జిల్లా కొత్తపట్నం మండలం మడనూరు పట్టపుపాలెం వద్ద తీరంలోనే వేట చేస్తుండటంతో స్థానిక మత్స్యకారులు భయపడిపోయి తమ పడవలను ఒడ్డుకు చేర్చుకున్నారు. ఈ విషయం తెలిసి స్థానిక మత్స్యకారులు పెద్ద సంఖ్యలో తీరానికి చేరుకోవడంతో.. గమనించిన తమిళ మరబోట్లు సముద్రంలోకి వెళ్లిపోయాయి.

నిబంధనలకు విరుద్ధంగా మరబోట్ల వేట

రెండురాష్ట్రాల మత్స్యకారుల మధ్య వేట వివాదం ఏడాదిగా సాగుతోంది. మెరైన్ రెగ్యులేషన్ చట్టం ప్రకారం మరబోట్లు సముద్రంలో 22 కిలోమీటర్ల లోపల మాత్రమే వేట చేయాలి. కానీ తమిళనాడు, కడలూరు ప్రాంతాల మరబోట్లు తీరానికి ఐదారు కిలోమీటర్ల లోపులోనే వేట సాగిస్తున్నాయి. దీంతో ఇరు రాష్ట్రాల మత్స్యకారుల మధ్య తరచూ ఘర్షణలు జరుగుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా వేట చేస్తూ తమకు నష్టం కలిగిస్తున్నారంటూ కొన్నినెలల కిందట కావలి సమీపంలోని జువ్వలదిన్నెలో నాలుగు మరబోట్లను స్థానిక మత్స్యకారులు స్వాధీనం చేసుకున్నారు.

మరబోట్లు స్వాధీనం.. వివాదం తీవ్రం గత వారం రోజుల నుంచి మన తీరానికి వచ్చి నిబంధనలకు విరుద్ధంగా వేట సాగిస్తున్న తమిళనాడు మరబోట్లను స్థానిక మత్స్యకారులు స్వాధీనం చేసుకుంటున్నారు. చెన్నైపాలెం మత్స్యకారులు ఒక మరబోటును వారంరోజుల కిందట స్వాధీనం చేసుకుని రామాయపట్నం పోర్టులో ఉంచారు. కృష్ణపట్నం మత్స్యకారులు మరో బోటును స్వాధీనం చేసుకున్నారు. కావలి దగ్గర జువ్వలదిన్నె ప్రాంతంలో మెరైన్ పోలీసులు కూడా మరో బోటును అదుపులోకి తీసుకున్నారు. ఈ బోటులో ఉన్న తమిళనాడు మత్స్యకారులపై కేసు నమోదు చేసినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో తమిళనాడు మత్స్యకారులు కూడా మన వారి పడవలను తీసుకుపోయి.. తమ బోట్లను విడిపించుకుపోవాలని యత్నిస్తున్నట్లు తెలిసింది. పరిస్థితులు ఇలా ఉండగానే గురువారం తమిళనాడు మత్స్యకారులు ఆరు మరబోట్లతో మడనూరు పట్టపుపాలెం సమీప తీరంలో వేట సాగిస్తూ.. కవ్వింపు చర్యలతో స్థానిక మత్స్యకారులను భయకంపితులను చేశారు. కాగా, తమిళనాడు మత్స్యకారులతో తలెత్తుతున్న వివాదాలపై చర్చించేందుకు సోమవారం నాలుగు తీర ప్రాంత జిల్లాల మత్స్యకారులు సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. శింగరాయకొండ మండలం పాకల వద్ద ఉన్న పోతయ్యగారిపాలెంలో ఈ సమావేశం జరగనుంది. బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాల మత్స్యకార గ్రామాల కాపులు, మత్స్యకారులు ఈ సమావేశానికి హాజరుకానున్నారు.

# 19 మంది సివిల్ జడ్జిలకు సంస్థాగత శిక్షణ పూర్తి




**ఏప్రిల్ 05 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** నాల్గవ బ్యాచ్‌లో 19 మంది సివిల్ జడ్జిలు (జూనియర్ డివిజన్) ఏడాది పాటు ప్రాథమిక కోర్సును పూర్తి చేసుకున్నారు. గుంటూరు జిల్లా మంగళగిరి మండలం కాజ గ్రామంలోని ఏపీ జ్యుడీషియల్ అకాడమీలో శనివారం సంస్థాగత శిక్షణ ముగింపు సమావేశం జరిగింది. ఏపీ జ్యుడీషియల్ అకాడమీ బోర్డ్ ఆఫ్ గవర్నెన్స్ అధ్యక్షుడు జస్టిస్ రవినాథ్ తిల్హారి, ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుబ్బారెడ్డి సత్తి, జ్యుడీషియల్ అకాడమీ బోర్డ్ ఆఫ్ గవర్నెన్స్ సభ్యుడు జస్టిస్ అవధానం హరిహరనాథ శర్మ హాజరై శిక్షణ పూర్తిచేసుకున్న జడ్జిలకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఏడాది శిక్షణలో హైకోర్టు, జిల్లా న్యాయమూర్తులు, ఫోరెన్సిక్, సాంకేతిక, వైద్య నిపుణులు, పోలీసు అధికారులు, హైకోర్టు రిజిస్ట్రార్లు, అకాడమీలోని ఇన్ హౌస్ ఫ్యాకల్టీతో సెషన్లు నిర్వహించారు. అలాగే ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, ఫారెస్ట్ అకాడమీ, సెంట్రల్ జైలు, ల్యాండ్ సర్వే విభాగంతోపాటు న్యాయపంపిణీ వ్యవస్థతో అనుసంధానించబడిన పలు సంస్థలను సివిల్ జడ్జిలు సందర్శించారు. సమావేశంలో ఏపీ జ్యుడీషియల్ అకాడమీ డైరెక్టర్ చింతలపూడి పురుషోత్తమ్ కుమార్, అకాడమీ న్యాయాధికారులు పాల్గొన్నారు. జూనియర్ సివిల్ జడ్జి ఫలితాలను హైకోర్టు రిజిస్ట్రార్ (నియామకాలు) ప్రకటించారు. డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా 40 మంది, బదిలీ ప్రక్రియ ద్వారా ఒకరు ఎంపికయ్యారు. డైరెక్ట్ రిక్రూట్‌మెంట్‌లో 50 జూనియర్ సివిల్ జడ్జి పోస్టుల భర్తీకి గతేడాది అక్టోబరు 11, 12 తేదీల్లో హైకోర్టు రాతపరీక్షలు నిర్వహించింది. ఆ తర్వాత ఇంటర్వ్యూలు నిర్వహించింది. మొత్తం 40 జూనియర్ సివిల్ జడ్జి పోస్టులకుగానూ 30 మంది మహిళా న్యాయవాదులు ఎంపికయ్యారు.

# కడప జిల్లా వీరన్నగట్టుపల్లి వద్ద బస్సు ప్రమాదం.. 21 మంది సురక్షితం

**ఏప్రిల్ 05 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** కడప: జిల్లాలో ఘోర బస్సు ప్రమాదం తప్పింది. ఏపీఎస్ ఆర్టీసీ బస్సుకు 11కేవీ విద్యుత్ తీగలు తగిలి మంటలు అంటుకున్నాయి. ఈ ప్రమాదంలో 21 మంది ప్రయాణికులు త్రుటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. ఈ ఘటన కడప జిల్లా వేంపల్లి మండలం వీరన్నగట్టుపల్లి వద్ద చోటు చేసుకుంది. డ్రైవర్ అప్రమత్తతో ప్రయాణికులంతా ప్రాణాలు రక్షించుకున్నారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. బస్సు ప్రమాదం గురించి తెలుసుకున్న ఏపీ రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వెంటనే జిల్లా అధికారులకు ఫోన్ చేశారు. ప్రమాదం గురించి ఆరా తీశారు. విద్యుత్ తీగ తగలడం వల్లే బస్సు దగ్ధమైందని మంత్రికి అధికారులు వివరించారు. ప్రమాద సమయంలో బస్సులో 21 మంది ప్రయాణికులు ఉన్నట్లు పేర్కొన్నారు. వారంతా సురక్షితంగా బయపడ్డారని తెలిపారు. డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడం వల్లే ప్రాణనష్టం తప్పిందని మంత్రికి అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ఏపీఎస్ ఆర్టీసీ డ్రైవర్‌ను మంత్రి రాంప్రసాద్ రెడ్డి అభినందించారు.




# శ్రీ సీతారాముల పట్టాభిషేక మహోత్సవం




**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు**,శ్రీరామనవమిబ్రహ్మోత్సవాలలో భాగంగా పట్టణంలోని పెద్దబజారులో గల శ్రీ కోదండరామస్వామి దేవస్థానంలో శ్రీ సీతారాముల పట్టాభిషేక మహోత్సవం ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆహ్వానంతో ఎం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరరావు పట్టాభిషేక మహోత్సవంలో పాల్గొని, శ్రీ సీతారాములను దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలను చేశారు. టీటీడీ ఆగమ పండితులు గుడవర్తి అనంత వెంకట దీక్షితులు ఆయనకు ఆశీర్వచనాలను అందజేశారుఈ సందర్భంగా ఆర్యవైశ్య ప్రముఖులును ఆత్మీయంగా ఈ వేడుకకు ఆహ్వానించారు. ఈ. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మురారిశెట్టి వెంకట సుబ్బారావు, సభ్యులు చిన అల్లూరయ్య, గుర్రం సింగయ్య, మురారిశెట్టి శ్రీను, మద్దాలి సురేష్ ,గుర్రం అల్లూరయ్య, ఆర్యవైశ్య నేతలు మురారిశెట్టి సుధీర్, మోదడుగు వెంకటేశ్వర్లు, తాతా లక్ష్మీనారాయణ, కోట కిషోర్, చీదెళ్ల వేణు, కంకణాల వెంకటేశ్వర్లు, పబ్బిశెట్టి రాజా, మురారిశెట్టి శ్రీను, దేసు వెంకటేశ్వర్లు, మురారిశెట్టి వెంకటేష్, మద్దాలి రామకృష్ణ, టిడిపి నేతలు ఉన్నం వీరాస్వామి, ఉప్పుటూరి శ్రీను, చిలకపాటి మధు, బెజవాడ ప్రసాద్, చుండూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# దళిత సంఘాలు స్పీకర్ అయ్యన్న పాత్రుడుకు మద్దతు ప్రకటించాయి?



**ఏప్రిల్ 05 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** అయ్యన్నకు మద్దతుగా దళిత సంఘాలు నిలిచాయి. ఈ సందర్భంగా, జగన్మోహన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే గణేష్ వెంటనే క్షమాపణ చెప్పాలని దళిత సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ ఘటనకు సంబంధించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు స్పష్టం చేశారు. డాక్టర్ సుధాకర్ మరణానికి ముందు, మాజీ ఎమ్మెల్యే గణేష్ తన ఇంటికి పిలిపించి హింసించి లెటర్ రాయించుకున్నట్లు పేర్కొంటూ ఒక సంచలన వీడియోను దళిత సంఘాలు విడుదల చేశాయి. ఈ వీడియో ఆధారంగా జరిగిన ఘటనపై తీవ్ర చర్చ జరుగుతోంది. ఈ విషయాన్ని గౌరవ సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకున్నారు. అలాగే, సుధాకర్ కుటుంబాన్ని పరామర్శించిన చంద్రబాబు నాయుడు, లోకేష్ కోటి రూపాయల ఆర్థిక సాయం తో పాటు ప్రభుత్వ ఉద్యోగం కూడా అందించారు. ఈ నేపథ్యంలో సుధాకర్ మృతికి కారణమైన వారు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని దళిత సంఘాలు గట్టిగా డిమాండ్ చేస్తున్నాయి.



# శ్రీశైలంలో మిగిలింది 43 టీఎంసీలే

**ఏప్రిల్ 05 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** శ్రీశైలం జలాశయంలో వారం క్రితం వరకు రెండు పోటీపడి విద్యుదుత్పత్తి చేయడంతో నీటి నిల్వలు గణనీయంగా పడిపోయాయి. నెల రోజుల వ్యవధిలో రెండు రాష్ట్రాలు కలిసి 50 టీఎంసీలపైగా నీటి ని వాడేశాయి. శ్రీశైలం డ్యాం నీటి సామర్థ్యం 215.80 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 43.2720 టీఎంసీల నీరు మాత్రమే ఉంది. నీటి మట్టం 885 అడుగులు కాగా.. శనివారం 823.30 అడుగులకు చేరింది. రానున్న వారం రోజుల్లో నీటి మట్టం డెడ్ స్టోరేజికి పడిపోడం ఖాయమని ప్రాజెక్టు అధికారులు అభిప్రాయపడుతున్నారు. డ్యాంలోకి జూన్ తర్వాతే వరద వచ్చే పరిస్థితి ఉంటుందని, మరో మూడు నెలలు తీవ్ర నీటి ఎద్దడి తప్పదని పేర్కొంటున్నారు. కృష్ణా జలాలు అడుగంటడంతో నల్లమల అటవీ ప్రాంతంలోని జంతువులకు సైతం నీటి ఎద్దడి తప్పని పరిస్థితి నెలకొందని అటవీశాఖ అధికారులు చెబుతున్నారు.

# క్రైం కౌంటర్ సినిమా

సోమవారం 06 ఏప్రిల్ 2026




## తన ఫెయిల్యూర్ లవ్ స్టోరీ చెప్పిన అడివి శేష్

సినిమా ఇండస్ట్రీలో ఎలాంటి బ్యాక్ గ్రౌండ్, గాడ్ ఫాదర్ లేకపోయినా హీరోగా రాణిస్తోన్న వారిలో అడివి శేష్ ఒకడు. మొదటల్లో సహాయక నటుడిగా, విలన్‌గా మెప్పించిన అతను ఇప్పుడు తెలుగులో క్రేజీ హీరోగా రాణిస్తున్నాడు. అంతేకాదు రచయితగా, దర్శకుడిగానూ సత్తా చాటుతున్నాడు. క్షణం, గూఢచారి, ఎవరు, మేజర్, హిట్ 2 సినిమాలతో హీరోగా సక్సెస్ లు అందుకుంటున్న అడివి శేష్ ఇప్పుడు డెకాయిట్ తో మన ముందుకు వస్తున్నాడు. ఇప్పటికే అన్ని హంగులు పూర్తి చేసుకున్న ఈ ప్రేమకథా చిత్రం ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీంతో సినిమా ప్రమోషన్లలో బిజి బిజీగా ఉంటున్నాడు శేష. వరుసగా ఇంటర్వ్యూలకు హాజరవుతున్నాడు. ఈ సందర్భంగా తన పర్సనల్ అండ ప్రొఫెషనల్ లైఫ్ నకు సంబంధించి పలు ఆసక్తికర విషయాలను పంచుకుంటున్నాడు. తాజాగా ఓ సందర్భంలో తన బ్రేకప్ స్టోరీని కూడా షేర్ చేసుకున్నాడీ యంగ్ అండ్ ట్యాలెంటెడ్ హీరో

‘కాలేజీ రోజుల్లోనే ఓ పంజాబీ అమ్మాయిని ప్రేమించాను. కొన్నాళ్లు బాగానే నడిచింది. అయితే ఆ తర్వాత ఇద్దరికీ కుదరక విడిపోయాం. విడిపోవడమే ఒక బాధనుకుంటే.. సరిగ్గా నా పుట్టినరోజు నాడే తను వేరొకరిని పెళ్లి చేసుకొని ఆ బాధను మరింత రెట్టింపు చేసింది. అందుకే ఆ తర్వాత రిలేషన్స్‌లో ఉన్నా, వాటిని పెళ్లి వరకూ తీసుకెళ్లే ధైర్యం చేయలేదు. ఇంట్లో వాళ్లు కూడా ‘పెళ్లెప్పుడు చేసుకుంటావ్?’ అని అడిగీ అడిగీ బాగా విసిగి పోయారు. ప్రస్తుతం నా దృష్టి మొత్తం సినిమాలపైనే ఉంది. ఎలాగైనా ఓ ప్రేమ కథా చిత్రంలో నటించాలనుకున్న నా కోరిక ‘డెకాయిట్’ సినిమాతో తీరనుంది’ అని అడివి శేష్ చెప్పుకొచ్చాడు.డెకాయిట్ సినిమా విషయానికి వస్తే.. మృణాళ్ ఠాకూర్ ఈ మూవీలో హీరోయిన్ గా నటిస్తోంది. అలాగే అనురాగ్ కశ్యప్, ప్రకాశ్ రాజ్ ,సునీల్, అతుల్ కులకర్ణి, కామాక్షి భాస్కర్ల తదితరులు ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. షానీల్ డియో ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. అన్నపూర్ణ స్టూడియోస్ ఒ సోనీ పిక్చర్స్ ఈ సినిమాను సంయుక్తంగా నిర్మించారు.



## 14 రోజుల పాటు ఈ తెల్లని విషం తినకపోతే శరీరంలో ఏం జరుగుతుందో తెలుసా..?

బ్రెడ్, బిస్కెట్లు, నూడుల్స్, పరోటాలు.. ఇలా మనకు ఇష్టమైన చాలా పదార్థాల్లో మైదా ప్రధాన భాగం. రుచికి బాగున్నా, ఆరోగ్యానికి ఇది ఒక తెల్ల విషం లాంటిదని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే మీరు కేవలం రెండు వారాల పాటు మైదాను పూర్తిగా పక్కన పెడితే మీ శరీరంలో జరిగే శాస్త్రీయ మార్పులు మిమ్మల్ని ఆశ్చర్యపరుస్తాయి. మైదాను శుద్ధి చేసే ప్రక్రియలో అందులోని పీచు పదార్థం పూర్తిగా నశిస్తుంది. ఇది పేగులకు జిగురులా అంటుకునే స్వభావం కలిగి ఉంటుంది. దీనివల్ల మలబద్ధకం, గ్యాస్ సమస్యలు తలెత్తుతాయి. మీరు మైదా మానేసిన 14 రోజుల్లోనే మీ జీర్ణక్రియ మెరుగుపడి, కడుపు తేలికగా మారడాన్ని గమనించవచ్చు.

స్థిరమైన శక్తి – ఇన్సులిన్ నియంత్రణ

మైదా తిన్న వెంటనే రక్తంలో చక్కెర స్థాయిలు ఒక్కసారిగా పెరిగి, అంతే వేగంగా పడిపోతాయి. దీనివల్ల మీరు త్వరగా అలసిపోతారు. మైదాకు దూరంగా ఉంటే రక్తంలో ఇన్సులిన్ స్థిరంగా ఉంటుంది. ఫలితంగా రోజంతా నీరసం లేకుండా ఉత్సాహంగా, శక్తివంతంగా ఉండగలుగుతారు.

మెరిసే చర్మం – మొటిమల నివారణ

మైదా ఒక రిఫైన్డ్ కార్బోహైడ్రేట్. ఇది శరీరంలో వాపు కలిగించి, ముఖంపై మొటిమలు, చర్మపు చికాకుకు దారితీస్తుంది. కేవలం రెండు వారాలు దీనిని మానేస్తే మీ చర్మం మరింత కాంతివంతంగా, ఆరోగ్యంగా మారుతుంది.

వేగంగా బరువు తగ్గడం

మైదా వంటకాల్లో కేలరీలు చాలా ఎక్కువ. ఇవి శరీరంలో కొవ్వుగా మారి పొట్ట భాగంలో పేరుకుపోతాయి. మైదాను వదిలేయడం వల్ల శరీరానికి అనవసరపు కేలరీలు అందవు, ఇది బరువు తగ్గడానికి మరియు బాడీ షేప్‌ను కాపాడుకోవడానికి ఎంతగానో సహాయపడుతుంది. కాగా మైదాకు బదులుగా తృణధాన్యాలు, రాగులు, జొన్నలు



లేదా గోధుమ పిండిని వాడటం ఉత్తమం. 14 రోజుల ఈ నో మైదా ఛాలెంజ్ మీ జీవనశైలిలోనే గొప్ప మార్పును తెస్తుంది.

## ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఈ ఆకులు రెండు తింటే చాలు ముసలితనం దరిచేరదు.



మన ప్రతి ఇంటి ఆవరణలో ఉండే తులసి మొక్కను కేవలం ఆధ్యాత్మికంగానే కాకుండా, ఆరోగ్య పరంగా కూడా అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారు. ఆయుర్వేద శాస్త్రం ప్రకారం తులసి అనేక మొండి వ్యాధులను నయం చేసే శక్తిని కలిగి ఉంది. ఇవి శరీరంలోని రోగనిరోధక శక్తిని వేగంగా పెంచడానికి సహాయపడతాయి. ముఖ్యంగా జలుబు, దగ్గు, గొంతు నొప్పి వంటి శ్వాసకోశ సమస్యలకు తులసి ఒక దివ్యౌషధం.

రోగనిరోధక శక్తి పెంపు:

తులసిలో ఉండే జింక్, విటమిన్ సి శరీరానికి సహజమైన రక్షణ కవచంలా పనిచేస్తాయి. ఇది బ్యాక్టీరియా, వైరల్ ఇన్ఫెక్షన్ల నుండి మనల్ని కాపాడుతుంది. ప్రతిరోజూ తులసి కషాయం తాగడం వల్ల సీజనల్ వ్యాధులు దరిచేరవు.

శ్వాసకోశ సమస్యలకు చెక్:

దగ్గు, ఆస్తమా, బ్రోన్కైటిస్ వంటి సమస్యలతో బాధపడేవారికి తులసి అద్భుతంగా పనిచేస్తుంది. తులసి ఆకుల రసాన్ని కొంచెం తేనెతో కలిపి తీసుకుంటే గొంతు నొప్పి, కఫం త్వరగా తగ్గుతాయి.

ఒత్తిడి నుండి ఉపశమనం:

నేటి ఉరుకుల పరుగుల జీవితంలో మానసిక ప్రశాంతత కోసం తులసి ఎంతో అవసరం. ఇందులో ఉండే ‘అడాప్టోజెన్’ (ూుఝజ్ఞీశ్రవఅ) అనే పదార్థం మనస్సును ప్రశాంతంగా ఉంచి, ఆందోళనను తగ్గిస్తుంది.

చర్మ సౌందర్యం:

తులసి రసంలో ఉండే యాంటీ ఫంగల్ గుణాలు చర్మంపై వచ్చే అలర్జీలను, మొటిమలను నివారిస్తాయి. తులసి ఆకులను పేస్ట్‌లా చేసి ముఖానికి రాసుకుంటే చర్మం కాంతివంతంగా మారుతుంది.

జీర్ణక్రియ, కిడ్నీ ఆరోగ్యం:

తులసి రక్తంలోని యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గిస్తుంది. ఇది కిడ్నీలో రాళ్లు ఏర్పడకుండా నిరోధిస్తుంది. అలాగే కడుపులో గ్యాస్, ఎసిడిటీ సమస్యలను తగ్గించి జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది.

తులసి ఆకులలో పాదరసం కొద్ది మొత్తంలో ఉంటుంది. కాబట్టి వాటిని దంతాలతో అతిగా నమలకుండా నేరుగా మింగడం లేదా టీ రూపంలో తీసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తుంటారు. తులసి మన ఇంట్లోనే ఉండే ఒక చిన్న ఆసుపత్రి. ప్రకృతి ప్రసాదించిన ఈ వరాన్ని సక్రమంగా ఉపయోగించుకుంటే ఎటువంటి ఖర్చు లేకుండా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చు.

## అగార్కర్, గంభీర్‌లకు ఇచ్చిపడేసిన షమీ.. రీఎంట్రీ ఫిక్స్..?

టాస్ గెలిచిన లక్నో కెప్టెన్ రిషబ్ పంత్ ముందుగా బౌలింగ్ ఎంచుకోగా, బంతిని అందుకున్న షమీ మొదటి ఓవర్ నుండే నిప్పులు చెరిగాడు. ఇన్నింగ్స్ ఆరో బంతికే విధ్వంసకర బ్యాటర్ అభిషేక్ శర్మను సున్నా పరుగులకే అవుట్ చేసి షాక్ ఇచ్చాడు. ఆ తర్వాత తన రెండో ఓవర్ మొదటి బంతికే మరో ఓపెనర్ ట్రావిస్ హెడ్ (7)ను తెలివైన స్లోయర్ డెలివరీతో బోల్తా కొట్టించి పెవిలియన్‌కు పంపాడు. కేవలం 2.1 ఓవర్లలోనే 8 పరుగులకే 2 కీలక వికెట్లు కోల్పోయిన సన్‌రైజర్స్ పీకల్లోతు కష్టాల్లో పడేశాడు. షమీ తన 4 ఓవర్ల కోటాను కేవలం 9 పరుగులు ఇచ్చి 2 వికెట్లతో ముగించి, సీజన్‌లోనే అత్యుత్తమ స్పెల్ నమోదు చేశాడు. అలాగే డాట్ బాల్స్ తోనూ ఆకట్టుకున్నాడు.

సోషల్ మీడియాలో ‘షమీ’ నామస్మరణ..

షమీ ప్రదర్శన చూసిన క్రికెట్ అభిమానులు సామాజిక మాధ్యమాల్లో ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. “మత్ కర్ లాలా” (అలా చేయకు లాలా) అంటూ సరదాగా వ్యాఖ్యానిస్తూనే, అతనిని వెంటనే భారత జట్టులోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. గాలిలో బంతిని రెండు వైపులా స్వింగ్ చేస్తూ, అవసరమైనప్పుడు వేగాన్ని పెంచుతూ షమీ చేసిన బౌలింగ్ పాత రోజులను గుర్తుచేసింది. ముఖ్యంగా టీ20 ప్రపంచకప్ తర్వాత షమీ ఫామ్ పై వస్తున్న విమర్శలకు ఈ మ్యాచ్‌తో గట్టి సమాధానం ఇచ్చాడు. ముఖ్యంగా అగార్కర్, గౌతమ్ గంభీర్ లకు దిమ్మతిరిగే షాకిచ్చాడు. అగార్కర్, షమీల మధ్య ఇప్పటికే ఘాటు వ్యాఖ్యలు చోటు చేసుకున్న సంగతి తెలిసిందే.గత కొంతకాలంగా షమీ రిటైర్మెంట్ గురించి వస్తున్న పుకార్లపై ఆయన స్వయంగా స్పందించారు. “ప్రస్తుతానికి నేను రిటైర్మెంట్ గురించి ఆలోచించడం లేదు. అటువంటి ఆలోచనలు మనిషిని నిరుత్సాహపరుస్తాయి. నాకు క్రికెట్ అంటే బోర్ కొట్టిన రోజున, నేను అలసిపోయానని






అనిపించిన రోజే ఆటకు స్వస్తి చెబుతాను. అప్పటివరకు నా ప్రయాణం కొనసాగుతుంది” అని షమీ స్పష్టం చేశాడు. గతేడాది దేశీవాళీ క్రికెట్ లో బెంగాల్ తరపున 67 వికెట్లు పడగొట్టి అద్భుతమైన ఫామ్‌లో ఉన్నప్పటికీ, సెలెక్టర్లు అతనిని పక్కన పెట్టడంపై చర్చ నడుస్తోంది.గత సీజన్‌లో కేవలం 6 వికెట్లు మాత్రమే తీసిన షమీ, ఈ ఏడాది లక్నో సూపర్ జెయింట్స్ తరపున సరికొత్త ఉత్సాహంతో కనిపిస్తున్నాడు. లక్నో యజమాని సంజీవ్ గోయెంకా అతనిపై ఉంచిన నమ్మకాన్ని షమీ వంద శాతం నిలబెట్టుకుంటున్నాడు. షమీ, ప్రిన్స్ యాదవ్ వంటి స్వదేశీ పేసర్ల విజృంభణతో లక్నో జట్టు ఈసారి టైటిల్ రేసులో ప్రధాన పోటీదారుగా నిలుస్తోంది. ఉప్పల్ స్టేడియంలో షమీ చేసిన ఈ మ్యాజిక్ రాబోయే మ్యాచ్‌ల్లో ప్రత్యర్థి జట్లకు ఒక హెచ్చరికగా మారింది.


Published & Owned by katikala Vara Prasad, Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.AP-522006.published at D.no465 Le out no2,Dodleru Road.Ysr Jagananna colony,Krosuru,Guntur AP-522410, Chief Editor Katikala Vara Prasad Reg No‘s: RNI APTEL/2015/62250, APTEL/25/A2478 & APTEL/25/A2844,APTEL/25/A2843, Ph:9849707349 .
email:kvp6858@gmail.com, website :www.crimecounter.In